క్లుప్తంగా

వేడుకగా దొనబండ వేంకటేశ్వరస్వామి కల్యాణం



రాయపర్తి: మండలంలోని పెర్కవేడు గ్రామంలో దొనబండ వేంకటేశ్వరస్వామి, భూదేవి కల్యాణ మహోత్సవం శనివారం వేడుకగా సాగింది. సుదర్శన హోమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తిర్మలాయపల్లి వాసికి ప్రశంస పత్రం



రాయపర్తి: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన దోమల నవీన్ హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీస్ కమిషనర్ (సీపీ) అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా వరంగల్‌లోని కిట్స్ కాలేజీలో ప్రశంస పత్రం అందుకున్నారు. వర్ధన్నపేట, రాయపర్తి మండలాల యువతను అవేర్‌నెస్ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేసినందుకు ప్రశంస పత్రం అందజేశారు.

బంగారం, నగదు చోరీ

గీసుకొండ: గ్రేటర్ వరంగల్ పరిధిలోని రెడ్డిపాలెంలో తాళం వేసి ఉన్న ఇంటి తలుపు పగులగొట్టి రూ.1.93 లక్షల బంగారు ఆభరణాలు, నగదును దొంగలు శనివారం అపహరించారు. పోలీసుల కథనం ప్రకారం.. రెడ్డిపాలెంలో నివాసం ఉంటున్న పాడిచేటి కళ్యాణ్‌రాం భద్రాచలంకు, అతడి భార్య సౌందర్య తల్లిగారింటికి వెళ్లారు. సౌందర్య శనివారం తిరిగి వస్తుండగా ఇంటి వద్ద అనుమానితులను గుర్తించి ప్రశ్నించగా వారు పారిపోయారు. ఇంటి తలుపులు పగులగొట్టి ఉండగా రూ.1.75 లక్షల విలువైన 35 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.18 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. సౌందర్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. దొంగల ఫొటోలను పోలీసులు విడుదల చేశారు.

ఘనంగా ఇరుముడి ధారణ

సంగెం: మండలంలోని గవిచర్లలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అయ్యప్పస్వాములకు శనివారం ఇరుముడిధారణ కార్యక్రమం నిర్వహించారు. మండల దీక్ష పూర్తి చేసుకున్న స్వాములకు కొంతం యాదగిరి గురుస్వామి ఇరుముడి కట్టారు.

పరామర్శ

రాయపర్తి: మండలంలోని కాట్రపల్లి సర్పంచ్ బోనగిరి ఎల్లయ్య, ఉప్పలయ్యలను వారి తండ్రి సోమయ్య ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శనివారం పరామర్శించారు. అనంతరం తిర్మలాయపల్లికి చెందిన దొంతరబోయిన యాదగిరిని అతడి తండ్రి యాకయ్య మృతి చెందగా పరామర్శించారు. తదనంతరం బండి ఎల్లాగౌడ్ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయన్ను పరామర్శించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహానాయక్, ఎంపీపీ అనిమిరెడ్డి, జెడ్పీటీసీ కుమార్, అభివృద్ధి కమిటీ చైర్మన్ సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగెం: బీఆర్‌ఎస్ నాయకుడు, స్థానిక సొసైటీ చైర్మన్ కుమారస్వామిని, 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితను వారి తండ్రి వేల్పుల చేరాలు గురువారం మృతి చెందిన క్రమంలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పరామర్శించారు. తొలుత చేరాలు చిత్రపటానికి నివాళులర్పించారు.

బుధరావుపేటలో..

ఖానాపురం: మండలంలోని బుధరావుపేటకు చెందిన రమణమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు పరామర్శించారు. తొలుత రమణమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు తడుగుల స్వామి, అధ్యక్షుడు శ్యామ్, ప్రధాన కార్యదర్శి రాజు, కోశాధికారి కోటేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి: మండలంలోని తిర్మలాయపల్లికి చెందిన డొంక నరేశ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని వివేకానంద చారిటీ ప్రతినిధులు పరామర్శించి 75 కేజీల బియ్యం అందించారు. కార్యక్రమంలో మండల మధూకర్, ట్రస్ట్ చైర్మన్ మడిపెద్ది నాగార్జున్, ప్రధాన కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

చెన్నారావుపేట: మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రీ రాధారపు సారయ్య (68) మృతి చెందగా ఆయన మృతదేహానికి బీఆర్‌ఎస్ పార్టీ మండల కన్వీనర్, వైస్‌ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు కందకట్ల సాంబయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని కృష్ణారెడ్డి, సాంబయ్య, బండి ఉపేందర్, శ్రీను, లక్క రాజు, సతీశ్, నారాయణ, తాపీ మేస్త్రీ సంఘం అధ్యక్షుడు రమేశ్ తదితరులు పరామర్శించారు.

అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తాం

● ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నెక్కొండ : విజేతకు బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట: అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. పట్టణంలోని సీపీఐ గుడిసెవాసుల కాలనీలో భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పాలక కవిత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవరెడ్డి హాజరై మాట్లాడారు. గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతోపాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. అభయహస్తం దరఖాస్తులు అందజేసిన పేదలందరికీ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయనుందని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ చాటిన విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నాయకులు వేముల సాంబయ్యగౌడ్, లక్ష్మణ్‌నాయక్, సీపీఐ నాయకులు నేదునూరి జ్యోతి, పంజాల రమేశ్, తోట చంద్రకళ, రమేశ్, గడ్డం యాకయ్య, కందిక చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం

నెక్కొండ: పట్టణాలకు దీటుగా పల్లెల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని పత్తిపాక గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పల్లెల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పనకు చొరవ తీసుకుంటామని తెలిపారు. అనంతరం సంక్రాంతి సందర్భంగా గ్రామంలో మహిళలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.

కాంగ్రెస్‌లో ఎంపీటీసీ చేరిక

మండలంలోని పత్తిపాక ఎంపీటీసీ బండారుపల్లి వినయకుమారి ఎమ్మెల్యే మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెతోపాటు సుబ్బారావు, సంపత్, విజయ, వార్డు సభ్యులు వెంకట్‌రెడ్డి, రాధిక, నారాయణ, వెంకటేశ్వర్లు, వెంకన్న, వినోద్, సారమ్మ, మోహన్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానందం, మండల, పట్టణ కమిటీల అధ్యక్షులు బక్కి అశోక్, పెండ్యాల హరిప్రసాద్, సర్పంచ్‌లు గరికపాటి హన్మంతరావు, లావుడ్య సరిత, ఉపసర్పంచ్ బోడ సురేశ్, నాయకులు సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక వికాసం



రాయపర్తి: మాట్లాడుతున్న ఎస్సై విజయ్‌కుమార్



చెన్నారావుపేట : క్రీడాకారులతో అనిల్‌నాయక్

రాయపర్తి: క్రీడలతో శారీరక, మానసిక వికాసం కలుగుతుందని ఎస్సై దేశిని విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని కేశవాపూర్‌లో అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను ఆయన శనివారం ప్రారంభించి మాట్లాడారు. గెలుపు ఓటములు సహజమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చిలుముల ఎల్లమ్మ యాకయ్య, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిలుముల కృష్ణ, బీఆర్‌ఎస్, టోర్నమెంట్ నిర్వాహకుడు చిలుముల్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

చెన్నారావుపేట: క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఎస్సై శ్రీనివాస్, పార్లమెంటరీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి డాక్టర్ బోడ అనిల్ నాయక్ తెలిపారు. మండలంలోని ధర్మతండా గ్రామ పంచాయతీ పరిధిలో హనుమాన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడాపోటీలు నిర్వహించడం హర్షణీయమని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడ అరుణ, నాయకులు వీరాసింగ్, బోడ భద్రునాయక్, తదితరులుపాల్గొన్నారు.

క్రీడోత్సవాల నిర్వహణ అభినందనీయం

నల్లబెల్లి: ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో క్రీడోత్సవాల నిర్వహణ అభినందనీయమని కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా ఖాన్, సంయుక్త కార్యదర్శి కక్కెర్ల మల్లికార్జున్ అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా శనివారం రుద్రగూడెం, గొల్లపల్లి జట్లు ఫైనల్‌లో హోరాహోరీగా తలపడ్డాయి. రుద్రగూడెం జట్టు ప్రథమ స్థానంలో నిలువగా గొల్లపల్లి జట్టు ద్వితీయ స్థానం సాధించింది. ఫైనల్‌లో తలపడ్డ క్రీడాకారులను కబడ్డీ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ అబ్దుల్లా ఖాన్, జాయింట్ సెక్రటరీ కక్కెర్ల మల్లిఖార్జున్ పరిచయం చేసుకుని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి దామ సాంబయ్య, సీనియర్ వ్యాయమ ఉపాధ్యాయుడు హసిన్, పీడీ దేవిలాల్, పీఈటీలు రవీందర్, భిక్షపతి, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి వేడుకలు



వర్ధన్నపేట : విద్యార్థులతో డాక్టర్ నరేందర్‌రెడ్డి



నర్సంపేట : మంటలు వేస్తున్న కాలనీవాసులు

వర్ధన్నపేట: పట్టణంలోని ఆల్ఫోర్స్ టెక్నో స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఆ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీమహాగణపతి, శ్రీగౌరీ మాత విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడారు. సంక్రాంతి పండుగ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దార్థనగర్‌లో వైభవంగా భోగి మంటలు

నర్సంపేట: సంక్రాంతి పండుగను పట్టణంలోని సిద్దార్థ నగర్ కాలనీవాసులు 15 ఏళ్లుగా మొదటి రోజు భోగి మంటలతో ప్రారంభించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. కాలనీవాసులంతా మూడ్రోజులపాటు ఒకేచోట పండుగ జరుపుకుంటారు. ఈ ఏడాది భోగి వేడుకలతో సంక్రాంతి పండుగను ప్రారంభించుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.



దుగ్గొండి: బహుమతులు ఇస్తున్న నిర్వాహకులు

ముగ్గుల పోటీలు

దుగ్గొండి: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని గిర్నిబావిలోని వందనా గార్డెన్స్‌లో మండల స్థాయి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ప్రథమ బహుమతిని పొనకల్ గ్రామానికి చెందిన ఈర్ల జ్యోతి, ద్వితీయ బహుమతిని గిర్నిబావికి చెందిన మర్రి మౌనిక, తృతీయ బహుమతిని చాపలబండ గ్రామానికి చెందిన సంగరబోయిన సుకన్య గెల్చుకున్నారు. కార్యక్రమంలో శింగిరికొండ రాజేశ్, పృధ్వీ, పెండ్యాల ప్రవీణ్, శ్రీలత, సబిత, జయ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ శ్రీరాముని అక్షింతల పంపిణీ



పర్వతగిరి : ఏబీతండాలో అక్షింతలతో భక్తులు



చెన్నారావుపేటలో..



దుగ్గొండి : మహ్మదాపురంలో..

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని కమలాపురంలో 2వ వార్డు కౌన్సిలర్ జుర్రు రాజు యాదవ్ ఆధ్వర్యంలో అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అంక్షితలను శనివారం ఇంటింటికీ పంపిణీ చేశారు. తొలుత హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్షింతలకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మల్లూరి రాజు, ముత్తినేని సోమేశ్, చలేంద్ర, రాజు, గణేశ్, సోమన్న, వీరన్న, పోతరాజు రాజ్‌కుమార్, మదిపెద్ది రవి, గాదగోని రాజు, వడిచెర్ల రాజు, తమ్మిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి: మండలంలోని మహ్మదాపురంలో ఇంటింటికీ అయోధ్య అక్షింతలు, రామమందిరం చిత్రపటాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తొట్ల నీలవేణి కుమారస్వామి, వివేకానంద గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల శ్రీనివాస్, కామ కేశవరావు, అరవింద్, నర్సింహస్వామి, అయిలోని శ్రావణ్, మురహరి గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి: అయోధ్య శ్రీరామ జన్మభూమి వద్ద పూజించిన అక్షింతలను మండలంలోని కల్లెడ, ఏబీతండా గ్రామ పంచాయతీ పరిధిలో అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాలోతు ప్రమీల, జాటోతు శ్రీనివాస్, జాటోతు భద్రు, హర్కవత్ వినోద్, హర్కవత్ రాజేందర్, మాలోతు శంకర్, సురేష్, జాటోతు నాగేశ్వర్, జాటోతు వెంకన్న, రమేశ్, బాదావత్ సుమేశ్, జాటోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: మండలంలోని దమ్మన్నపేటలో అయోధ్య శ్రీ రాముని అక్షింతలను రామభక్తులు ఇంటింటా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్ధన్నపేట వైస్‌ఎంపీపీ చొప్పరి సోమలక్ష్మి, నాయకులు అర్షుల మోహన్‌రెడ్డి, మచ్చ సమ్మయ్య, గుడ్ల సుభాష్, మేర్గు రామచంద్రు, ఉల్లెంగుల యాదగిరి, మేర్గు రాజాలు, మధుసూధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట: మండలంలోని అక్కల్‌చెడకు చేరుకున్న శ్రీరాముని అక్షింతలకు సర్పంచ్ తూటి పావని రమేశ్ గ్రామస్తులతో కలిసి హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ముత్య యాకయ్య, పెద్దమ్మల రాజేందర్, పూల్‌సింగ్, స్వామి, వీరు, వీరస్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

‘మున్సిపాలిటీలో అవినీతిపై మూడేళ్లుగా పోరాటం’

వర్ధన్నపేట: స్థానిక మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై మూడేళ్లుగా రాజకీయాలకు అతీతంగా పట్టణ ప్రజల తరఫున పోరాటం చేస్తున్నట్లు కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, కొండేటి అనిత, బానోతు అనిత, పాలకుర్తి సుజాత, కోదాటి పద్మ, మంచాల రామకృష్ణ, పూజారి సుజాత, తుమ్మల రవీందర్ తెలిపారు. ఈ మేరకు వారు శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో నాడు పలు పత్రికల్లో వచ్చిన కథనాలపై మున్సిపల్ కమిషనర్ గొడిశాల రవీందర్, చైర్‌పర్సన్ ఆంగోతు అరుణలను ప్రశ్నించి వివరాలు డిమాండ్ చేశామని పేర్కొన్నారు. కమిషనర్, చైర్‌పర్సన్ స్పందించని పరిస్థితుల్లో మూడేళ్ల గడవనిదే అవిశ్వాస తీర్మానానికి అవకాశం లేకపోవడంతో ఊరుకున్నట్లు తెలిపారు. గతేడాది అధికారులు, ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చినా ప్రజలకు న్యాయం జరిగే అవకాశం లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి నోటీస్ అందజేయాల్సి వచ్చిందని వివరించారు. తమపై కొన్ని పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. దుష్ప్రచారం సరికాదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలపై కౌన్సిలర్లుగా తాము ఎదుర్కొన్న ఇబ్బందులను అర్థం చేసుకుని తమ న్యాయ పోరాటానికి అందరూ సహకరించాలని కోరారు.

‘3 లోక్‌సభ స్థానాలు కేటాయించాలి’



సమావేశంలో మాట్లాడుతున్న పిడమర్తి రవి

వర్ధన్నపేట: రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మాదిగ సామాజికవర్గానికి కాంగ్రెస్ పార్టీ 3 స్థానాలు కేటాయించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ సామాజిక నేత పిడమర్తి రవి కోరారు. పట్టణంలోని ఎంఎంఆర్ ఫంక్షన్ హాలులో శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వరంగల్ ఎంపీ సీటు మాదిగ సామాజికవర్గానికి కేటాయించాలని కోరుతూ ఈనెల 21న వరంగల్‌లో, రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ ఫిబ్రవరి 1, 2 తేదీల్లో, ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 2న సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం మాదిగలకు రెండు లోక్‌సభ సీట్లు కేటాయించాలని ఏఐసీసీ నాయకులను కలిసి కోరేందుకు ప్రయత్నాలు చేస్తామన్నారు. మాదిగ సామాజికవర్గానికి రెండు రిజర్వ్‌డ్ స్థానాలతోపాటు ఒక జనరల్ స్థానాన్ని కేటాయించాలని కోరుతూ ఈనెల 22న హైదరాబాద్‌లో సీఎంను కలిసి కోరతామని చెప్పారు. సమావేశంలో నాయకులు మిద్దెపాక రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు చేయించండి



సమావేశంలో మాట్లాడుతున్న మాధవరెడ్డి

సంగెం: గ్రామాల్లోని అర్హులైన పట్టభద్రులను ఓటరుగా నమోదు చేయించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి కోరారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. మండలంలోని 45 పోలింగ్ బూత్‌ల పరిధిలో పట్టభద్రులను గుర్తించి ఓటరుగా నమోదు చేయించాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని సూచించారు. మండల కోఆర్డినేటర్ ఆకుల రుద్రప్రసాద్‌ను పరకాల గ్రాడ్యుయేట్ ఎన్నికల కోఆర్డినేటర్ విజయ్‌కుమార్ నియమించారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



గీసుకొండ: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్‌లోని మొగిలిచర్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ప్రతినిధులు శనివారం స్టడీ మెటీరియల్ అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడాల రమేశ్‌బాబు, ప్రతినిధులు కుమారస్వామి, రాజయ్య, గోపాల్, వైద్యనాథ్, ఆకుల శ్రీనివాస్, హెచ్‌ఎం జ్యోతిర్మయి, పీఈటీ రఘువీర్ ప్రసాద్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను ఎస్సై శ్రీనివాస్, సంఘం మండల అధ్యక్షుడు బండి ఉపేందర్ శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ అమీరుద్దీన్, కోశాధికారి ఎదురబోయిన వీరేంద్రనాథ్, సీఐటీయూ అధ్యక్షుడు అల్లాడి వెంకటనారాయణ, పోలీస్ సిబ్బంది ఇస్తారి, యాకయ్య, జంపయ్య, స్వామి, జ్ఞానేశ్వర్, పూలమ్మ పాల్గొన్నారు.

మొండ్రాయి వాసికి ‘యూపీఎస్సీ’ ఉద్యోగం

సంగెం: మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన సింగిరెడ్డి రాధ–కుమారస్వామి దంపతుల కొడుకు శ్రీకాంత్ ఇటీవల వెలువడిన యూపీఎస్సీ ఫలితాల్లో జియో సైంటిస్ట్ (గెజిటెడ్ హోదా) ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా ఆయన్ను, అతడి తల్లిదండ్రులను గ్రామస్తులు అభినందించారు. రైతు కుటుంబం నుంచి శ్రీకాంత్ సైంటిస్ట్ ఉద్యోగానికి ఎంపికవడంపై హర్షం వ్యక్తం చేశారు.

పేదల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

గీసుకొండ: పేదల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు కోరారు. గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పరిధిలోని గొర్రెకుంట శివారులో శనివారం నిర్వహించిన గుడిసెవాసుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇళ్లు లేని, గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతోపాటు గుడిసెవాసులపై గతంలో బనాయించిన కేసులను ఎత్తివేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మేకల రవి, సహాయ కార్యదర్శి బాషుమియా, నాయకులు గుండె భద్రి, బుస్సా రవీందర్, గన్నారపు రమేశ్, దండు లక్ష్మణ్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఉద్యమించండి



సమావేశంలో మాట్లాడుతున్న రామ్మూర్తి

నర్సంపేట: రాజ్యాంగం ద్వారా లభించిన హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను పెంచాలని, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వ ఏర్పాటులో ముఖ్య భూమిక పోషించిన మాల మహానాడు నాయకులకు ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రామ్మూర్తిని నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర ముఖ్య సలహాదారుగా ప్రొఫెసర్ డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లును, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దళితరత్న గుంటి వీరప్రకాశ్‌ను నియమిస్తూ పత్రాలు అందజేశారు. సమావేశంలో రిటైర్డ్ ఎంఈఓ, రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ, ముఖ్యనాయకుడు కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు కేదారి, రామస్వామి, సాంబయ్య, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు గణేశ్, జిల్లా సలహాదారు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపుతోనే ఆర్థిక అభివృద్ధి

చెన్నారావుపేట: పొదుపు చేసుకోవడం ద్వారానే ఆర్థిక అభివృద్ధి సాధ్యమని సూర్యోదయ శ్రమశక్తి సంఘం అధ్యక్షుడు జన్ను నరేశ్ స్పష్టం చేశారు. మండలంలోని అమీనాబాద్‌లో ఆ సంఘం 15వ వార్షికోత్సవ మహాసభ శనివారం నిర్వహించగా ఆయన మాట్లాడారు. సంఘం 2009లో ప్రారంభం కాగా ప్రస్తుతం రూ.15 లక్షల ఆర్థికాభివృద్ధితో ముందుకు సాగుతోందని చెప్పారు. రుణం తీసుకున్న సభ్యులు సకాలంలో తిరిగి చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. సభ్యుల సంక్షేమానికి సంఘం కృషి చేస్తుందన్నారు. మహాసభలో మాజీ ఉపాధ్యక్షుడు అయిత రామ్మోహన్, ఉపాధ్యక్షుడు రవికుమార్, ఆడిటర్ జన్ను స్వామి, రాజు, కుమార్, రమేశ్, రాములు, రఘు, తిరుపతి, సందీప్, మహేశ్, నర్సయ్య, సూరయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

‘నక్ష ప్రకారమే రోడ్డు నిర్మించాలి’



రాయపర్తి: నక్ష ప్రకారమే రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ల్యాబర్తి గ్రామానికి కొత్తగా వేసిన మట్టిరోడ్డుపై మహబూబ్‌నగర్‌కు చెందిన సయ్యద్ శర్ఫొద్దీన్, సయ్యద్ నసీరొద్దీన్, సయ్యద్ యాకూబ్ పాషా, సయ్యద్ రషీద్, సయ్యద్ నూరుద్దీన్ శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. అక్రమంగా తమ భూమి నుంచి రహదారిని వేశారని ఆరోపించారు. సర్వే నెంబర్ 157, 158, 163ల్లో ఉన్న తమకు చెందిన 59 ఎకరాల్లో ఉన్న బొజ్జన్నకుంట (బొచ్చు కుంట)తోపాటు పక్కన ఉన్న భూమిలోంచి ఇష్టారాజ్యంగా ల్యాబర్తికి వెళ్లేందుకు మట్టిరోడ్డు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో నక్షా ప్రకారం ఉన్న భూమిని కొందరు ఆక్రమించుకొని వరి పొలాన్ని సాగు చేసుకుంటుండగా వారిని వదిలి తమ భూమి నుంచి రహదారిని వేశారని వాపోయారు.